నమస్తే తెలంగాణ
# తెలంగాణ జైత్రయాత్ర 2023

హైదరాబాద్ | బుధవారం 22 నవంబర్ 2023 www.ntnews.com

### దటీజ్ తెలంగాణ

తెలంగాణ హరితహారం స్ఫూర్తితో తమ వద్ద కూడా పెద్ద ఎత్తున హరితహారం కార్యక్రమాన్ని చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మూడు రోజుల క్రితం రాష్ట్రంలో పర్యటించిన మహారాష్ట్ర బృందం సభ్యులు తెలిపారు. నగరంలోని అరణ్య భవన్‌లో ప్రిన్సిపల్ సెక్రెటరీ వేణుగోపాల్ రెడ్డితో కమిటీ సమావేశమయ్యింది.



**సంక్షేమం**

పేదలకు కార్పొరేట్ తరహా వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావడానికి తొలి దఫాలో 19 జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ దవాఖానల్లో అత్యాధునిక పరికరాలతో సర్కారు డయాగ్నస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో 57 రకాల పరీక్షలను ఉచితంగా చేస్తారు.

**డయాగ్నస్టిక్ సెంటర్లు**

పథకం ప్రారంభం **2018**

తెలంగాణకే తలమానికమైన యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటున్నది. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తి కాగా, త్వరలోనే ప్రారంభానికి రెండు యూనిట్లను సిద్ధం చేస్తున్నారు. వచ్చే ఏడాది జూన్ నాటికి నాలుగు యూనిట్లను రన్ చేయడం ద్వారా దీనిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవాలన్న లక్ష్యంతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. నల్లగొండ జిల్లా.. దామరచర్ల మండలం.. వీర్లపాలెం శివారులో అత్యాధునిక టెక్నాలజీతో నిర్మిస్తున్న యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్ జిల్లా అభివృద్ధికి కీలక మలుపు కానున్నది. ఈ ప్లాంట్ ఏర్పాటుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 40 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ ప్లాంట్‌తో మిర్యాలగూడ ప్రాంత రూపురేఖలు మారనున్నాయి.



# పవర్ @ నల్లగొండ

## దామరచర్లలో శరవేగంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం

### 4 వేల మెగావాట్ల సామర్థ్యం..రూ.30 వేల కోట్ల నిర్మాణ వ్యయం

జిల్లాలో కృష్ణా నది ఒడ్డున దామరచర్ల మండల పరిధిలో ప్రభుత్వం నిర్మిస్తున్న ఈ మెగా థర్మల్ పవర్ ప్లాంట్ దేశానికే వెలుగుల దివిటిగా మారనున్నది. నాటి సమైక్య పాలనలో తెలంగాణలో అస్తవ్యస్తంగా ఉన్న కరెంటు సమస్యకు పరిష్కారం చూపుతూ 24 గంటల నిరంతర విద్యుత్‌కు సీఎం కేసీఆర్ బాటలు వేశారు. శాశ్వత పరిష్కారం దిశగా థర్మల్ పవర్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఉన్న థర్మల్ ప్లాంట్‌లన్నీ గోదావరి ఒడ్డునే ఉండగా, తొలిసారి కృష్ణానది తీరంలో దీనిని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి భావించారు. కృష్ణపట్నం పోర్టు, అద్దంకి హైవే కూడా అందుబాటులో ఉండటంతో పవర్ ప్లాంటు ఏర్పాటుకు దామరచర్లను అనువైన ప్రాంతంగా ఎంచుకున్నారు. రూ.30 వేల కోట్ల అంచనా వ్యయంతో నాలుగు వేల మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంటుకు 2015 జూన్ 8న సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ప్లాంటు నిర్మించే స్థలం కృష్ణా, మూసీ నదుల తీరానికి సమీపంలో ఉండటంతో నీటి వసతికి ఇబ్బంది కలుగలేదు. సాగుకు అనుకూలంగా లేని భూములు కూడా అందుబాటులో ఉండటంతో ప్రాజెక్టు నిర్మాణానికి 4,650 ఎకరాల భూమిని సేకరించి రైతులకు చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించారు. 2017 అక్టోబర్‌లో ప్లాంటు నిర్మాణ పనులకు కేసీఆర్ శ్రీకారం చుట్టారు.



### అద్భుతమైన టౌన్‌షిప్ నిర్మాణం

పవర్ ప్లాంట్ నిర్మాణం పూర్తయితే సుమారు 10 వేల మంది వరకు పని చేస్తారని అంచనా. వీరందరి కోసం టౌన్‌షిప్ నిర్మించాలని సీఎం ఆదేశించారు. సుమారు 100 ఎకరాల్లో క్వార్టర్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. గెస్ట్‌హౌస్, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌తో పాటు ప్లాంట్ ఆవరణలోనే సూపర్ మార్కెట్, కమర్షియల్ కాంప్లెక్స్, క్లబ్ హౌస్, హాస్పిటల్, స్కూల్, ఆడిటోరియం, మల్టీప్లెక్స్‌ల నిర్మాణం కోసం చర్యలు చేపట్టారు. పవర్ ప్లాంట్ సిబ్బందికి సేవలందించే ప్రైవేట్ సర్వీస్ స్టాఫ్‌కు సైతం ఇక్కడే వసతి ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. మొత్తంగా వేలాది మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నిర్మాణం జరుగుతుండటంతో ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### వేలాది మందికి ఉపాధి

పవర్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించడం కూడా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు వల్ల మొత్తం 40 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనున్నది. పవర్ ప్లాంటు నిర్మాణంతో దామరచర్ల, మిర్యాలగూడ ప్రాంతాలు వాణిజ్య కేంద్రాలుగా మారిపోయాయి. ప్రస్తుతం ప్లాంటులో సుమారు పది వేల మందికి పైగా పనిచేస్తున్నారు. ప్లాంటుకు రోజూ 14 రైల్వే బోగీల బొగ్గు అవసరం ఉంటుంది. అందుకు అవసరమైన బొగ్గును సింగరేణి, కృష్ణపట్నం నుంచి దిగుమతి చేసుకునేందుకు సమీపంలోని విష్ణుపురం రైల్వేస్టేషన్ నుంచి రైల్వే ట్రాక్‌లను అనుసంధానిస్తున్నారు. యాదాద్రి ప్లాంట్ నుంచి ఇతర ప్రాంతాలకు విద్యుత్తును గ్రిడ్‌లకు సరఫరా చేసేందుకు అవసరమైన టవర్ల నిర్మాణం పూర్తి చేశారు. భవిష్యత్తులో ఇక్కడే సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణం కూడా చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది. ప్లాంటు ఏర్పాటుతో దామరచర్ల, మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ప్లాంటు పూర్తయితే అనుబంధంగా మరిన్ని పరిశ్రమలు ఈ ప్రాంతానికి తరలివచ్చే అవకాశాలు ఉన్నాయి.

... మర్రి మహేందర్‌రెడ్డి

### 800 మెగావాట్ల సామర్థ్యంతో 5 యూనిట్లు

**దేశంలోనే** అతి పెద్దదైన సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంటు పనులు శరవేగంగా ప్రారంభమైనా కొందరు అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం చిత్తశుద్ధితో వాటిని ఛేదించుకుని పనులు కొనసాగిస్తూ వస్తున్నది. ప్లాంటు పనులను సైతం ప్రభుత్వ రంగ సంస్థ బీహెచ్‌ఈఎల్‌కే అప్పగించారు. ఒక్కో యూనిట్‌ను 800 మెగావాట్ల సామర్థ్యంతో మొత్తం ఐదు యూనిట్లను నిర్మిస్తున్నారు. ఇందులో రెండు యూనిట్లతో ఈ ఏడాది చివరి నాటికి ఉత్పత్తి ప్రారంభించేలా టార్గెట్ పెట్టుకుని పనిచేస్తున్నారు. గతేడాది నవంబర్ 28న మంత్రి జగదీశ్‌రెడ్డి, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావుతో కలిసి కేసీఆర్ ప్లాంట్ పనులను పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ప్లాంటుకు కావాల్సిన బాయిలర్లు, చిమ్నీలు, సబ్‌స్టేషన్లు, రిజర్వాయర్ల నిర్మాణం పూర్తయ్యాయి. మెగా మోటర్లను బిగించారు. ప్లాంటుకు కావాల్సిన నీటి సదుపాయాన్ని సమీపంలోని కృష్ణానది నుంచి పైప్‌లైన్ ద్వారా సేకరిస్తున్నారు.





# వైద్యవిద్యకు పెద్దపీట

వైద్య విద్యను సామాన్యుల దరిచేర్చి, వారిని ప్రతిభావంతులైన వైద్యులుగా తీర్చిదిద్ది ప్రజలకు సేవలందించేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఇందులో భాగంగా 'ఆరోగ్య తెలంగాణ' కింద జిల్లాకో మెడికల్ కాలేజీని నిర్మిస్తున్నది. తెలంగాణ రాకముందు 2058 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 8515కు పెరిగింది. పీజీ సీట్లు 1183 నుంచి 2890కు పెరిగాయి.

| తెలంగాణలో 2014కు ముందు... | 2014 తర్వాత.. |
|---|---|
| ప్రభుత్వ మెడికల్ కాలేజీలు : 5 | ప్రభుత్వ మెడికల్ కాలేజీలు : 28 |
| ఎంబీబీఎస్ సీట్లు : 850 | ఎంబీబీఎస్ సీట్లు : 3,915 |
| సర్కారు, ప్రైవేటు మెడికల్ కాలేజీలు : 20 | సర్కారు, ప్రైవేటు మెడికల్ కాలేజీలు : 56 |
| మొత్తం సీట్లు : 2,850 | మొత్తం సీట్లు : 8,515 |
| ప్రభుత్వ పీజీ సీట్లు : 515 | ప్రభుత్వ పీజీ సీట్లు : 1,320 |
| సర్కారు, ప్రైవేటు పీజీ సీట్లు : 1,183 | సర్కారు, ప్రైవేటు పీజీ సీట్లు : 2,890 |

### ప్రస్తుతం ఎంత జనాభాకు ఒక్కో మెడికల్ కాలేజీ

- తెలంగాణ : 10 లక్షలు
- మహారాష్ట్ర : 20 లక్షలు
- గుజరాత్ : 20 లక్షలు
- రాజస్థాన్ : 25 లక్షలు
- ఉత్తరప్రదేశ్ : 36 లక్షలు
- హర్యానా : 21 లక్షలు
- మధ్యప్రదేశ్ : 33 లక్షలు

### ఓల్డ్‌సిటీ టు న్యూ సిటీ..



ఓవైసీ-మిధాని జంక్షన్ మధ్య నిర్మించిన ఫ్లై ఓవర్ సంతోష్‌నగర్, ఓవైసీ ఆస్పత్రి, మిధాని, చాంద్రాయణగుట్ట ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యంగా మారింది. రూ.63కోట్లతో స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద నిర్మించిన 1.36 కిలోమీటర్ల పొడవైన ఈ ఫ్లైఓవర్‌కు దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం పేరును పెట్టారు.

# అందరికీ ఆరోగ్య'మస్తు'

## రాష్ట్ర వైద్యరంగంలో ఊహించని పురోగతి

*ప్రజల ఆరోగ్య సంరక్షణ సేవల కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో చర్యలకు శ్రీకారం చుట్టింది. కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకువచ్చింది. తక్కువ ఖర్చుతో రోగ నిర్ధారణ, స్కానింగ్ తదితర సేవలను ప్రారంభించింది.*

**ప్రజల** ఆరోగ్యానికి భరోసా ఇస్తూ వైద్యరంగంలో మౌలిక సదుపాయాల బలోపేతం, ఆరోగ్య సంరక్షణ సేవలు, వైద్య విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. 2023-24 విద్యా సంవత్సరానికి ప్రభుత్వం 900 ఎంబీబీఎస్ సీట్లు కేటాయించడంతో పాటు 3,897 పోస్టుల భర్తీతో తొమ్మిది జిల్లాల్లో కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రారంభించింది.

ప్రజలకు తక్కువ ఖర్చుతో రోగ నిర్ధారణ, స్కానింగ్ తదితర సేవలను అందించాలనే ఉద్దేశంతో 2018లో 'తెలంగాణ వ్యాధి నిర్ధారణ పథకం' హబ్-అండ్-స్పోక్‌ను ప్రారంభించింది. ఇది అపెక్స్ లేబొరేటరీ కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా (అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్) పనిచేస్తున్నది. కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా దవాఖానలు మొదలైనవి దీని కింద పనిచేస్తున్నాయి. ప్రస్తుతం, 20 జిల్లా స్థాయి డయాగ్నస్టిక్ హబ్‌లలో 57 రకాల పరీక్షలు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం 104 డయాలసిస్ కేంద్రాల్లో సుమారు 6 లక్షల డయాలసిస్ సెషన్లు నిర్వహిస్తున్నారు. అంధత్వ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం 2018లో అతిపెద్ద కమ్యూనిటీ ఐ-స్క్రీన్ ప్రోగ్రామ్ కంటి వెలుగును ప్రారంభించింది. వ్యాక్సిన్లు, శస్త్ర చికిత్స సామగ్రి సహా వివిధ ఔషధాల సరఫరా నిర్వహణలోనూ రాష్ట్రం ముందుంది.



తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ వివిధ ప్రాంతీయ/జిల్లా ఔషధ గిడ్డంగులు, జిల్లా దవాఖానలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక కేంద్రాలు, ఉప కేంద్రాలను అనుసంధానం చేసే వెబ్ ఆధారిత మందుల సరఫరా, నిర్వహణ, అప్లికేషన్, వ్యాక్సిన్ల పంపిణీ వ్యవస్థను అమలు చేస్తున్నది. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం రాజస్థాన్, బీహార్‌లతో దాదాపు సమానంగా దేశంలోనే మూడవ స్థానంలో నిలిచింది.

... భరద్వాజ్

### షహర్ కీ బాత్

#### గల్ఫ్ కార్మికులకు బీమా పథకం గొప్ప వరం

**సంఘటిత,** అసంఘటిత కార్మికుల కోసం బీమాను కల్పించడం దేశంలోనే ప్రథమ స్థానంలో మన రాష్ట్రం ఉందని తేలింది. తెలంగాణలో అన్ని రంగాల కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం శుభపరిణామం. సదుపాయాలు కూడా బాగున్నాయని స్వయంగా కార్మికులే చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలో పనికి తగిన వేతనంతో పాటు ప్రమాద బీమాను సైతం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నది. అందుకే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కార్మికుల సంఖ్య పెరుగుతుంది. గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికుల కోసం సీఎం కేసీఆర్ బీమా పథకాన్ని ప్రకటించడం హర్షణీయం. అందరూ ఈ విధానాన్ని స్వాగతించాలి. అన్ని వర్గాల వారికి అభివృద్ధితోపాటు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే. కార్మిక పక్షపాతి అయిన కేసీఆర్‌ను ఆదరించాలి. మరోసారి ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నది.



**- బండారు సతీష్, ఫిల్మ్‌నగర్, ఫుడ్ కోర్టు నిర్వాహకుడు**

#### పెట్టుబడులకు అనువైన నగరం

**అభివృద్ధిలో** దేశానికి హైదరాబాద్ తలమానికంగా మారింది. పట్టుమని 10 సంవత్సరాలు గడవక ముందే ఇంతవేగంగా అభివృద్ధి సాధించడం గొప్ప విషయం. హరితహారంతో అర్బన్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో అత్యంత గ్రీనరీని పెంపొందించిన నగరంగా పేరు గాంచింది. అనేక రంగాల్లో చాలా వరకు మార్పులు తీసుకొచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కింది. వారసత్వ కట్టడాలను పరిరక్షించుకుంటూనే.. పరిపాలనలో మెరుగైన సేవలను అందజేస్తున్నది. ప్రతిబస్తీలో బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసింది. అనేక సాఫ్ట్‌వేర్ కంపెనీలను ఆకర్షించేలా, పెట్టుబడులు పెట్టేందుకు అనువైన నగరంగా తీర్చిదిద్దడంలో కేసీఆర్ సార్ సఫలీకృతుడయ్యారు. మనమంతా కారు గుర్తుకు ఓటు వేసి మరింత అభివృద్ధిని స్వాగతించాలి.



**- అంగడి జలందర్, ప్రైవేట్ ఉద్యోగి, కూకట్‌పల్లి**

### ఏరియల్ వ్యూ: దుబ్బాక

# కాళేశ్వరం తెచ్చి.. కరువును తరిమి..

## దుబ్బాక అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట.. కొత్త ప్రభాకర్‌రెడ్డికి ప్రజల మద్దతు

*ఉద్యమాల గడ్డ దుబ్బాక. ఒక జర్నలిస్టును శాసనసభకు పంపిన నేల. ఇక్కడి ప్రజలు ఆది నుంచీ బీఆర్‌ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారు. 2004 అసెంబ్లీ ఎన్నికలు, 2008 ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించారు. 2014, 2018లో జరిగిన ఎన్నికల్లోనూ వరుస విజయాలను అందించారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త ప్రభాకర్ రెడ్డి బీఆర్‌ఎస్ తరపున పోటీలో ఉన్నారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టారు. సిద్దిపేట, గజ్వేల్‌తో సమానంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో సీఎం ఉన్నారు.*

... అవధూత బాలరాజు



మల్లన్న సాగర్ ప్రాజెక్టు

**దు**బ్బాక నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం ఉద్యమంలా కొనసాగుతున్నాయి. తొగుట మండలంలో 'మల్లన్న సాగర్' ప్రాజెక్టు నిర్మాణంతో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. కూడవెల్లి వాగు జీవనదిగా మారింది. మిషన్ కాకతీయ ద్వారా రూ.14,381 కోట్లతో 718 చెరువులు, కుంటలను పునరుద్ధరించడంతో భూగర్భ జలాలు పెరిగాయి. 36 రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించింది. 93,471 మంది రైతులకు రూ.70.80 కోట్లు రైతుబంధు డబ్బులు జమ అవుతున్నాయి. చనిపోయిన 60 మంది రైతు కుటుంబాలకు రైతుబీమా ద్వారా రూ. 3 కోట్ల పరిహారాన్ని అందజేసింది. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా నీరు సరఫరా చేస్తున్నది. చెరువులు, కుంటలల్లో సబ్సిడీ చేప పిల్లలను వేసి, మత్స్యకారులకు ఉపాధిని కల్పిస్తున్నది. గొల్ల కురుమలకు ఉచితంగా గొర్రెలు పంపిణీ చేసింది. తొలి విడత 100 మంది దళితులకు వివిధ రంగాల యూనిట్లను అందజేసింది.

### ప్రజలకు మెరుగైన వైద్యం

**దుబ్బాకలో** రూ.20 కోట్లతో వంద పడకల అధునాతన దవాఖానను నిర్మించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రూ.10 కోట్లతో సీఎం కేసీఆర్ బడి భవనం, రూ.4.5 కోట్లతో నూతన బస్టాండు, మున్సిపాలిటీలో సుమారు రూ. 150 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, డంప్‌యార్డులు, వైకుంఠధామాలు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. రూ.20 కోట్లతో వంతెనలు, రూ. 10 కోట్లతో చెక్ డ్యాంలు, బాలాజీ దేవాలయ నిర్మాణానికి రూ. 5 కోట్లు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, పల్లెప్రకృతి వనాలు, రహదారులు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి. రామసముద్రం, పెద్ద చెరువు కట్టలను సుందరీకరించారు. వంద కోట్లతో రహదారులు నిర్మించారు. 141 పంచాయతీలలో పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించింది.



దుబ్బాకలో నిరుపేదలకు అందజేసిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు